టిడ్కో అధికారుల నిర్లక్ష్యం- ప్లాట్లకు అందని నీరు

త్రాగునీటి నీటి కోసం తప్పని తిప్పలు

విశాలాంధ్ర - మండపేట : అసలే అరకొర వసతులతో గొల్లపుంత టిడ్కో ప్లాట్లలో లబ్ధిదారులు కొట్టి మిట్టాడుతుంటే దానికి తోడు ప్లాట్లలోకి నీరు అందక ప్రజలంతా రోడ్డున పడ్డారు. టిడ్కో అధికారుల నిర్లక్ష్యానికి కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా నీటి సరఫరా నిలిచి పోవడంతో

బిందెలు, బకెట్లు పట్టుకుని మహిళలు, వృద్ధులు టిడ్కో ట్యాంక్ వద్దకు క్యూ కడుతున్నారు. దీంతో త్రాగునీటి తిప్పలు తప్పడం లేదు. మోటారు ద్వారా వాటర్ ట్యాంక్ పైకి నీరు ఎక్కినప్పటికీ ట్యాంక్‌లో నిండిన నీటిని విడుదల చేయడానికి వాల్స్ ఉంటాయి. ఆ వాల్స్ రిపేరుకు రావడం వల్ల ప్లాట్లకు నీరందక మొత్తం బంద్ అయిపోయింది. దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం రోజు వారీ అవసరాలకు కావాల్సిన నీరు కూడా లేకపోవడంతో ఏం చేయాలో పాలుపోక ఆందోళనకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం బిందెలు బకెట్లు పట్టుకుని వాటర్ ట్యాంకర్ కోసం ఎదురు చూస్తున్నారు. మొత్తం ప్లాట్లు అంతటికీ ఒకే వాటర్ ట్యాంకర్ ఉండడం వల్ల అది కూడా ప్రజలకు సకాలంలో నీరు అందివ్వలేక పోతోంది. సమస్యను టిడ్కో అధికారుల దృష్టికి ప్రజలు తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని స్థానికులు వాపోయారు. దీనిపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి టిడ్కో కాలనీ నీటి వెతలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

27న సుషుమ్న క్రియా యోగ సాధన దీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : ఈనెల 27వ తేదీన కాకినాడలోని స్థానిక బాలాజీ చెరువు సెంటర్లో ఉన్న టీటీడీ కల్యాణ మండపంలో సాయంత్రం 6 గంటలకు సుషుమ్న క్రియా యోగ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు

దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్, సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుందని మేనేజింగ్ ట్రస్టీ ఎస్ ప్రశాంతి, కార్యదర్శి ఎస్ శిరీష దేవి, డాక్టర్ జే శృతి కీర్తి, కే పద్మలు శుక్రవారం స్థానికంగా హెూటల్ జయా రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సుషుమ్న క్రియా యోగ దీక్ష కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత గురువులు ఆత్మానందమయి అమ్మ హాజరై సంపూర్ణ ఆరోగ్య సాధనపై స్వయంగా అనుగ్రహిస్తారన్నారు. ఈ దీక్ష ఈ క్రియా యోగ సాధన వల్ల ఒత్తిడి తట్టుకునే శక్తి, మానసిక ప్రశాంతత, ఆరోగ్య జీవన విధానం, ఉత్సాహం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో జెవిఎస్ఎన్ మూర్తి, ఎ రామచంద్ర, పి సంజయ్, డి. రజనీకాంత్, ఎం. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రియాయోగ ధ్యానం పోస్టర్ను ఆవిష్కరించారు.

వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యదర్శిగా ఉచ్చిల రవి

విశాలాంధ్ర - కాట్రేనికోన : అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి కమిటీలో ఉప్పూడి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఉచ్చిల రవికి స్థానం లభించింది. ఇన్నేళ్లుగా పార్టీకి సేవలం దించినందుకు ఆయనను పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమించారు. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీని గురువారం ప్రకటించారు. 57 మంది సభ్యులతో

కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మరోసారి అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. తనపై నమ్మకంతో జిల్లా సెక్రటరీ పదవికి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వ రూప్, శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌లకు ఉచ్చిల రవి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రెండోసారి పార్టీని అధికారంలోనికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శిగా అల్లవరానికి చెందిన మెరికల శ్రీనివాసరావు నియమితుల య్యారు. తనకు ఈ పదవి రావటానికి కారకులైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనూరాధ, జిల్లా అధ్యక్షుడు పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌లకు మెరికల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్ఆర్సిపి అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తానమని శ్రీను హామీ ఇచ్చారు.

చెక్ పవర్‌ను పునరుద్ధరించాలి:హైకోర్టు ఆదేశాలు

కుండేవరంలో సంబరాలు

విశాలాంధ్ర - యు. కొత్తపల్లి : కొండేవారం పంచాయతీ సర్పంచ్ వేమగిరి చెల్లయమ్మ పంచాయతీలో అవినీతికి పాల్పడిందని, ఇటీవల అధికారులు ఆమె చెక్ పవర్ రద్దు చేశారు. సర్పంచ్ తాను ఎటువంటి అవినీతికి పాల్పడలేదని హైకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన పిటిషనర్ తరుపు న్యాయవాది దాఖలు చేసిన ఆధారాలకు అనుగుణంగా న్యాయ

స్థానం తీర్పునిచ్చింది. సర్పంచ్ వేమగిరి చెల్లయ్యమ్మకు చెక్కు పవర్‌ను వెంటనే పునరుద్దారించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. సర్పంచ్ చెల్లాయమ్మకు వ్యతిరేకంగా వేసిన కేసును న్యాయస్థానం కొట్టేసింది. దీంతో శుక్రవారం సాయంత్రం గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెల్లయమ్మ మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడక పోయినా అధికార పార్టీ కావాలనే తనపై అవినీతి ఆరోపణలు చేపట్టి చెక్ పవర్ రద్దు చేయించారని మండిపడ్డారు. తాను కోర్టును ఆశ్రయించడంతో న్యాయం గెలిచిందని ఆమె తెలిపారు. పార్టీలకు అతీతంగా 900 ఓట్ల మెజార్టీతో తనను గెలిపించారని దళిత సర్పంచును కావ దంతో కక్ష పూరితంగా తనపై నిందలు మోపుతున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి గ్రామంలో ఆనందోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమగిరి రాంబాబు, గాది రాజబాబు, గ్రామ ఎంపీటీసీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనం కోసం పవన్ -పవన్ కోసం మనం

విశాలాంధ్ర - కాకినాడ : జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమంలో భాగంగా కరప మండలం గొర్రిపూడి గ్రామంలో స్థానిక నాయకులు, అనుకుల రాంబాబు, పుణ్యమంతుల అన్నవరం, గండి యారీష్ ఆధ్వర్యంలో

ప్రజా సమస్యలు తెలుకోవడానికి కృష్ణ బాబుపుంత, కుమ్మర వీధి, మార్కెట్ విధి, ఎస్సీ పేట ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లారు. జనసేన పార్టీ పిఎసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ పర్యటించగా ఆ ప్రాంత ప్రజలు త్రాగునీరు కలుషితమై నలకలతో వస్తోందని, డ్రైనేజీలు లేవు, విద్యుత్ లోఓల్టేజి శానిటేషన్ లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నా సరైన సదుపాయాలు లేవని తెలిపారు. ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కరప మండల నాయకులు, కాకినాడ రూరల్ మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కరప : కరప గ్రామం నీలయ్య తోట కాలనీకి చెందిన దున్నే సూరిబాబు ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబానికి రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ వి. శ్రీనివాస్ పదివేల రూపాయలను అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. రామ కంచి రాజు కాలనీకి చెందిన అనుసూరి భగవాన్ బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకుని గత కొంతకాలంగా ఇంటి వద్దనే ఉంటూ కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబానికి రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్ రూ.5000లను అందించి ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశంలోనే రెండో స్థానంలో కాకినాడ స్మార్ట్‌సిటీ

కాకినాడకు దక్కిన మరో అరుదైన గుర్తింపు

విశాలాంధ్ర - కాకినాడ : ఇండియన్ స్మార్ట్‌సిటీ అవార్డ్స్-2022లో కాకినాడ స్మార్ట్‌సిటీ దేశంలోనే రెండవ స్థానంలో నిలిచింది. పారిశుధ్య విభాగంలో చేపట్టిన పాలన సంస్కరణలకు గాను కాకినాడ ఆకర్షణీయ నగరానికి ఈ గౌరవం దక్కింది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ కూనల్ కుమార్ శుక్రవారం ఢిల్లీలో ఈ అవార్డును ప్రకటించారు. దేశ వ్యాప్తంగా 100 స్మార్ట్‌సిటీలు ఉండగా ఈ అవార్డులకు 39 స్మార్ట్‌సిటీలు పోటీ పడ్డాయి 54 ప్రాజెక్టులను అవార్డుల కోసం పరిగణనలోకి తీసుకున్నారు. పారిశుద్ధ్య విభాగంలో చేపట్టిన పాలనా సంస్కరణలకు గాను ఇండోర్

దేశంలోనే ప్రథమస్థానాన్ని సాధించగా, కాకినాడ స్మార్ట్‌సిటీ రెండవ స్థానాన్ని సంపాదించింది. ఆంధ్ర ప్రదేశ్‌లో విశాఖ, తిరుపతి, అమరావతి, కాకినాడ స్మార్ట్‌సిటీలు ఉండగా ఏపీ మొత్తంమీద కాకినాడకు మాత్రమే అవార్డు వచ్చింది. సెప్టెంబర్ 27వ తేదీన ఇండోర్‌లో జరగనున్న స్మార్ట్‌సిటీల సదస్సులో రాష్ట్రపతి ద్రౌపతిముర్మా ఈ అవార్డును అందజేయనున్నారు. దేశంలోనే కాకినాడ స్మార్ట్‌సిటీ 2వ స్థానంలో నిలవడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులను కాకినాడ స్మార్ట్‌సిటీ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ నాగనరసింహారావు అభినం దించారు. ఇంటింటికి చెత్త సేక రణ, తడి-పొడి చెత్తసేకరణ, ఇతర పాలనా సంస్కరణలకు గాను ఈ అవార్డు దక్కిందన్నారు. ఇది కాకినాడకు దక్కిన మంచి గుర్తింపుగా ఆయన అభివర్ణించారు.

కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలి

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : మున్సిపల్ వాటర్ వర్క్స్ దగ్గర పనిచేస్తున్న టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గోదావరి నల్ల ఛానల్ వద్ద గోదావరి టెక్నికల్ నాన్ టెక్నికల్

వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం కార్మిక నాయకులు వి. కొండలరావు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తాటిపాక మధు మాట్లాడుతూ పంపింగ్ స్టేషన్ లో స్కీం లో పనిచేస్తున్న టెక్నికల్ నాన్ టెక్నికల్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ వి ఎస్ ఐ పి ఎఫ్ చెల్లించకపోవడం వల్ల అమలు కావడం లేదన్నారు కనీసం జీతాలు కూడా ప్రతి నెల సక్రమంగా అందజేయడం లేదన్నారు. ఎప్పటినుంచో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత లేదని మధు పేర్కొన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్నా జీతాలు మాత్రం పెరగడం లేదన్నారు ఒకరోజు సెలవు పెడితే తరువాత రోజు ఆబ్సెంట్ వేస్తున్నారని మధు అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె.రాంబాబు మాట్లాడుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో నూతన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప పరిణామం అన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది ఒక్క ఏఐటియుసి మాత్రమే అన్నారు

నూతన కార్యవర్గం : యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తాటిపాక మధు, అధ్యక్షులుగా వై. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కే. వెంకటేష్, జి. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నాగబాబు, సహాయ కార్యదర్శిగా రోశయ్య, వీ రాహుల్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏఐటియుసి నేత కొండ్రపు రాంబాబు, కోశాధికారిగా చంద్రశేఖర్, మరో 9మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

రూ.32 కోట్లతో పాఠశాలల్లో ఆధునిక వసతుల కల్పన

- కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు

- అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - కాకినాడ : రూ. 32 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాలల్లో ఆధునిక వసతులు కల్పిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. శుక్రవారం ఆయన సాలిపేట, విముక్తి కాలనీ, శంతనపురి కాలనీ ప్రాంతాలలో స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతున్న

వివిధ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాడు- నేడు పథకంతో పాటు స్మార్ట్ సిటీ నిధులను కూడా ఖర్చు చేసి ఆర్వో ప్లాంట్లు, ఫర్నిచర్ సహా సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. నిర్మాణంలో ఉన్న పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. చేపట్టిన పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట స్మార్ట్ సిటీ సిబ్బంది, అధికారులు, కాంట్రాక్టర్లు ఉన్నారు.

వైద్యాధికారులు , వైద్య సిబ్బంది ప్రజారోగ్యం సంరక్షకు జవాబుదారీతనం అవసరం

విశాలాంధ్ర-నిడదవోలు: ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం వైద్యఆరోగ్య శాఖ విస్తృతమైన కార్యక్రమాలను చేపడుతోందని సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలు మర్చంట్ అసోసియేషన్

హాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందించే సామర్థ్యం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అందిస్తున్న సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచే బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ఎం ఎం ఆర్, ఐ ఎం ఆర్ మరణాలు సంభవించకుండా చూసే బాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బందిపై ఉందన్నారు. క్రమం తప్పకుండా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీల, బాలింతల ఇళ్లను సందర్శించి వారి ఆరోగ్య పరిస్తితి పై వాకబు చేసి, అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ప్రవేటు ఆసుపత్రులలో ఎక్కువ డెలివరీ కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెలివరీలకు చొరవ చూపాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ బాలింతలకు హిమోగ్లోబిన్ స్థాయిమెరుగుపరచడానికి ప్రసవానంతర మహిళలకు ఇంజెక్షన్ ఇప్పిం చడం తప్పని సరి అన్నారు. తద్వారా వారిలో రక్తహీనత అరికట్టవచ్చునని తెలియ చేశారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త (ఇజను) డాక్టర్ ఎం. సనత్ కుమారి మాట్లాడుతూ ఎటువంటి మాతృ మరణాలు గర్భిణీ స్త్రీలలో, బాలింతలలో జరగకుండా వైద్య సిబ్బంది తగిన విధంగా మందులు తీసుకునేలా డోర్ టూ డోర్ వెళ్ళే సందర్భంలో వారి ఆరోగ్య స్థితి తెలుసుకోవడం చాలా అవసరం అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తాతారావు, డాక్టర్ చైతన్య, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య,ఇతర అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

స్వామిత్వ గ్రామాలను సందర్శించిన డిపిఓ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : స్వామిత్వ జగనన్న మా భూమి మా హక్కు గ్రామాలను జిల్లా పంచాయతీ అధికారి ఆర్. విక్టర్ సందర్శిం చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఇ గోకవరం, బావురువాక, బాపన్న దారా, వంతాడ, తాడువాయి, తోటపల్లి, బురదకోట గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శు

లకు, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు పలు సలహాలు, సూచనలు తెలిపారు. త్వరితగతిన సదరు పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఈఓపిఆర్డి కాశీ విశ్వనాధం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ద్విబాష్యం శ్రీనివాసరావు, బి. వీరబాబు, ఎం లక్ష్మినారాయణ, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓట్ల వెరిఫికేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర - గోపాలపురం : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైనదని ఓటు నమోదు అధికారి ఈఎం రాజు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో తొలగించబడిన 1067 ఓట్లను ఆయన పరిశీలిస్తున్నారు. శుక్రవారం స్థానిక గోపాలపురంలో ఓట్లు తొలగింపు ప్రక్రియలో ప్రతిను పారదర్శకంగా పరిశీలిస్తున్నట్లు నియోజకవర్గస్థాయి ఓటు నమోదు అధికారి టిఈ ఎం రాజు తెలిపారు. స్థానిక గోపాలపురంలోని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా తొలగించిన 1067 ఓట్ల జాబితా సక్రమంగా ఉందో లేదో తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2022 - 23 కాల వ్యవధిలో మరణాలు, వేరువేరు చోట్ల ఓటు నమోదు వంటి పలు కారణాలవల్ల 1067 ఓట్లు తొలగించినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తొలగించిన ప్రతి ఓటును ఇంటింటా క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలన చేస్తున్నామన్నారు. ఈ ఆర్ ఓ వెంట డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, వీఆర్వోలు లక్ష్మి ,శ్రీను, మురళీకృష్ణ ఉన్నారు

చరిత్ర సృష్టించిన చంద్రయాన్ - 3

విశాలాంధ్ర - కాకినాడ : ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని జాబిల్లి దక్షిణ ధ్రువం పై అడుగుపెట్టిన తొలి దేశంగా చంద్రయాన్-3 చరిత్ర సృష్టించిందని ఇస్రో మాజీ ఉద్యోగి పి.అచ్యుత బాబు పేర్కొ న్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో

చంద్రయాన్-3 విజయోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం పంపిన చంద్రయాన్-2 విఫలమైనా పట్టు వదలని విక్రమార్కుడిలా ఇస్రో చంద్రయాన్-3ని ప్రయోగించి చారిత్రాత్మక విజయాన్ని సాధించిందన్నారు. ల్యాండర్ నుంచి రోవర్ వేరుపడి తన అన్వేషణను ప్రారంభించిందని అన్నారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయంతో అంతర్జాతీయ సాంకేతిక రంగంలో మన దేశం అగ్రగామిగా నిలిచిందన్నారు. గత 50 ఏళ్ల చరిత్రలో ఇదొక కీలకమైన మలుపు అన్నారు. దీనివలన మన దేశ ప్రతిష్ట మరింత ఇనుమడించిందన్నారు. అనంతరం ఇస్రో సంస్థకు సేవలు అందించిన పి.అచ్యుత బాబు, ఎంఎస్ గజ్జాటే లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్ శ్రీ నగేష్, చింతపల్లి సుబ్బారావు, రామారావు, అడబాల సత్యనారాయణ, వరప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నెడ్ కాప్ డైరెక్టర్ శివకుమార్

విశాలాంధ్ర - రాజోలు : తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సఖినేటిపల్లి మండలానికి చెందిన ఏపీ ప్రభుత్వ నెడ్ కాప్ డైరెక్టర్, అంబేడర్ కోనసీమ జిల్లా వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ పాటి శివకుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలలో పార్టీ బలోపేతం కోసం సోషల్

మీడియా ద్వారా చేపట్టిన కార్యక్రమాలను శివకుమార్ సీఎం జగన్‌కు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గ్రామ స్థాయిలో సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సీఎం జగన్ సూచించారు.

జగనన్నకు చెప్పా!

కోవిడ్ ఆర్థిక సాయం ఇప్పించరూ!

విశాలాంధ్ర - కాట్రేనికోన : జగనన్నకు చెబుదాంకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదు సరి కదా పరిష్కరించామంటూ ఫిర్యాదును ముగించేశారు. అధికారులకు పలు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదు. కాట్రేనికోన మండలం, నడవపల్లి గ్రామానికి చెందిన కొంకి మంగాదేవి ఆవేదనగా చెబుతోంది. తన భర్త సింహాద్రి కాకినాడ జిజిహెచ్‌లో కోవిడ్‌తో మృతి చెంది రెండేళ్లయినా కోవిడ్ - 19 ఎక్స్‌గ్రేషియా అందలేదు. మంజూరైన 50,000 సొమ్మును కూడా సిబ్బంది పక్కదోవ పట్టించారు. ఇది ఎక్కడో కాదు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే కోవిడ్ అక్రమాలు జరిగినట్లు స.హ.చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు కొంకి మంగాదేవికి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయాల్సిన ఎక్స్‌గ్రేషియా 50,000లు సొమ్మును వేరే ఎస్బిఐ ఎకౌంటు నెంబర్ :30579550429, ఐఎఫ్ ఎస్సిసి కోడ్ : ఎస్బిఐఎన్ 0009389కు బదలాయించడంతో ఆమె లబోదిబోమంటోంది. అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్ని దరఖాస్తులు చేసినా తమకు సంబంధం లేదంటూ బుట్టదాఖలు చేస్తున్నారని ఆమె వాపోతోంది. కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు ఈ సమస్య కాకినాడ కలెక్టర్ పరిధిలోకి వస్తుందని, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు కాకినాడ కలెక్టర్ ఆఫీస్‌లో సంప్రదించాలని నెలలు తరబడి కాలయాపన చేస్తున్నారు. పరిష్కారం మాత్రం చేయడం లేదు. జిల్లా వైద్యాధికారుల లేఖలో సూచన మేరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయం హెచ్ సెక్షన్ విభాగానికి వెళ్లినా సొమ్ము ఎవరికి వెళ్లిందో సరైన సమాచారం చెప్పకుండా దాచిపెడుతున్నారని బాధితురాలు మంగాదేవి వాపోతోంది. తనకు అందాల్సిన కోవిడ్ ఎక్స్‌గ్రేషియా సొమ్మును వేరే వారి అకౌంట్లో జమ చేయడం ఏంటని, పొరపాటు జరిగితే సరిదిద్దాల్సిన బాధ్యత అధికారులకు లేదా అంటూ ఆమె ఆవేదనగా ప్రశ్నిస్తోంది.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఓటర్ల తొలగింపునకు తప్పుడు ధృవీకరణ పత్రం దాఖలు చేసే వారిపై చర్యలు

విశాలాంధ్ర -కొవ్వూరు : ఓటర్ల జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం కోసం ఉద్దేశ్య పూర్వకంగా తప్పుగా అభ్యంతరం తెలియ చేసినట్లు క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తిస్తే ఆ వ్యక్తిపై 1950 ప్రజా ప్రాతినిధ్యం చట్టం లోని సెక్షన్ 31 కి లోబడి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్లను తొలగించే నిమిత్తం

ఒక వ్యక్తి 5 గురికి మించిన పేర్లను ఫారం -7 లో సమర్పించిన క్రమంలో సంబంధిత ఈ ఆర్ ఓ క్షేత్ర స్థాయి పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ క్రమంలో సదరు పేర్ల ను తొలగించే చర్యల్లో భాగంగా క్షేత్ర స్థాయి లో ముగ్గురు సభ్యులతో కలిసి సహాయ ఈ ఆర్ ఓ, బి ఎల్ వో, డిప్యూటీ తహశీల్దార్ హెూదా కలిగిన అధికార సభ్యులు ఆయా తొలగింపు కోసం వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నిర్ధారణ అనంతరం తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు తనిఖీ కోసం వెళ్ళే వివరాలను ముందస్తుగా సంబంధిత పోలింగ్ కేంద్రానికి చెందిన అధికార రాజకీయ పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఏజెంట్ సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఓటరు గుర్తింపు విషయంపై ఓటు హక్కును తొలగించేందుకు ఉద్దేశ్య పూర్వకంగా సదరు వ్యక్తి తప్పుగా అభ్యంతరం తెలియ చేసినట్లు క్షేత్ర స్థాయి పరిశీలనలో గుర్తించిన యెడల ఆ వ్యక్తిపై 1950 ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 31కి లోబడి చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఏడాది వరకు జైలు శిక్ష లేదా అపరాధ రుసుం లేదా రెండు విధించే అవకాశం ఉందని మల్లిబాబు తెలియ చేశారు.

ఉద్యోగుల స్పందనకు 11అర్జీలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక స్పందన(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మంది రంలో నిర్వహించిన ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ డిఆర్వో నరశింహులతో కలసి ఉద్యోగుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టరు తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటిని పూర్తి స్థాయిలో పరిష్కారం చేసేందుకు ప్రతి మూడో శుక్రవారం జిల్లా స్థాయిలో ఉద్యోగుల గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఈ రోజు వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి 11 అర్జీలను స్వీకరించామని జాయింట్ కలెక్టరు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహం, రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్డీఓ లు ఎస్. మల్లిబాబు ఇతర జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులు రుద్రరాజుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-కొవ్వూరు : పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ వేగంగా పుంజుకుంటుందని కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి అన్నారు.

మధురపూడి విమానాశ్రయంలో పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకు ఆమె శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఆయన జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమె వెంట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌చార్జి సుంకర పద్మశ్రీ, డి సి సి ప్రెసిడెంట్ సోదదాసి మార్టిన్ లూథర్, చిన్నం మురళి కృష్ణ, ప్రదాన కార్యదర్శి, కారింకీ వెంకటేశ్వరావు, పాలకుర్తి ప్రభాకర్ చౌదరి, (మణి) తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అక్కడ నుండి బయలుదేరి కాకినాడ జిల్లా నుండి సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపికైన ఎమ్.ఎమ్. పల్లం రాజును మర్యాదపూర్వకముగా కలవడానికి బయలుదేరి వెళ్లారు.

నిరుపయోగంగా అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - ముమ్మిడివరం : గత తెలుగుదేశం పార్టీ హయాంలో పేద ప్రజలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టిన అన్న క్యాంటీన్ ను వైకాపా ప్రభుత్వంలో సచివాలయంగా మారిం దని ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

(బుచ్చిబాబు) విమర్శిం చారు. అన్నా క్యాంటీన్‌ను వైకాపా ప్రభుత్వం నిలిపివేయడం పట్ల నిరసన చేపట్టి అన్నా క్యాంటీన్ భవనం వద్ద సెల్ఫీ దిగి ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.

రైతుల ప్రయోజనం కోసం పలు పథకాలు

విశాలాంధ్ర - అనపర్తి/రంగంపేట : దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల ప్రయోజనం కోసం సీఎం జగన్మోహనరెడ్డి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్త వీరంపాలెంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, వెంకటాపురంలో

రూ.67.54 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం,సచివాలయ భవనం ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఇదే గ్రామంలో రూ.35 శెట్టి లక్షల ఖర్చుతో నిర్మాణం చేసిన త్రాగునీటి కుళాయిలు, పైపులైను ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పేదలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పేపకాయల రాంబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు లంక చంద్రన్న, వైఎస్ఆర్సిపి కార్యవర్గ సభ్యులు కొల్లాటి ఇజ్రాయెల్, ఏఎంసి వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్స్ పడిపోయినవి

డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం రాణేలంక గ్రామానికి చెందిన గుత్తుల ప్రసాద్ s/o త్రినాధరావు కు చెందిన ఇంటర్,డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ పడిపోయినవి 20-8-2023 తేదిన ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ సెంటర్‌లో జిరాక్స్ తీయించుకుని రాణేలంక ఇంటికి బైక్‌పై వెల్తుండగా మధ్య మార్గంలో పడిపోయినవి.కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియ చెయగలరు

అడ్రస్

గుత్తుల ప్రసాద్ s/o త్రినాధరావు

రాణేలంక,ముమ్మిడివరం మండలం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్

సెల్:9010320555

విశాలాంధ్ర

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలతో మంచి ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు, మౌళిక సదుపాయాలు, భూ సేకరణ, ఓటర్ల జాబితా సవరణ, సిసిఆర్ సి కార్డులు, సివిల్ సప్లై తదితర అంశాలుపై జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డితో కలసి జిల్లాలోని అన్ని మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాలు వారీగా ప్రగతిని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో తొలగించిన ప్రతి ఓటుపై పున: పరిశీలన చేయాలని కలెక్టరు స్పష్టం చేశారు. బి.ఎల్.ఓలు తనిఖీ చేసిన ఫైల్స్‌ను పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియను ఆగస్టు 30 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాలలో రీ సర్వే వేగవంతంగా జరగాలని, లోటు కనబడితే సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులను చేస్తామని ఆమె తెలిపారు. కోర్టు కేసులు నడుస్తున్న లేబెట్స్ త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. కింది స్థాయి సిబ్బంది, టెక్నికల్ ఇబ్బందులు సాకులు చెప్పి ప్రభుత్వ లక్ష్యాలను కాలయాపనలు చేస్తే అటువంటి అధికారులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణ వేణి, సంబంధిత జిల్లా అధికారులు, ఎలక్షన్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరుపాడులో సీసీ డ్రైన్ ప్రారంభం

విశాలాంధ్ర-కాళ్ళ: ఉండి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీ రఘురామకృష్ణంరాజు సహకారం మరువలేనిదని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామ రాజు అన్నారు. కాళ్ళ మండలం ఏలూరుపాడులో ఎంపీ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్ ప్రారంభం, రూ. 8లక్షలతో నిర్మించబోయే వంతెనకు భూమిపూజను శుక్రవారం ఎంపీ తనయుడు కనుమూరి భరత్ తో కలిసి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు చేశారు. తొలుత జువ్వలపాలెం గ్రామంలో గోకరాజు శివరామరాజు ఇంటివద్ద మండలంలోని టీడీపీ శ్రేణులతో పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచులు గేదల జాన్, మంతెన శ్రీనివాసరాజు, కంతేటి శ్రీనివాసరాజు, భూపతిరాజు జగ్గరాజు, నాయకులు కలిదిండి రామచంద్రరాజు(చందు), టీడీపీ మండలాధ్యక్షుడు జీవి నాగేశ్వరరావు, వక్కపట్ల హరిబాబు, మంతెన ఆంజనేయరాజు, తోట ఫణిబాబు, బందారు వేణుగోపాలరావు, పలు గ్రామాల ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోపీనాథపట్నంలో టీడీపీ మహాశక్తి

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గోపినాథపట్నం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం మహాశక్తి కార్యక్రమంలో మహిళలకు టిడిపి మేనిఫెస్టోను వివరించారు. ఇన్‌చార్జి సింగూలూరి రామకృష్ణ, నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా, బొడ్డు శాంతకుమారి, నల్లా ఆనంద్ కుమార్,ఉన్నమట్ల సునీత, మరపట్ల రామతులసమ్మ, యెగ్గిన శ్యామల,కడియాల రవిశంకర్,ఇమ్మని గంగాధర్, నేకూరి ఆశీర్వాదం, గురువెల్లి ప్రసాద్, గంటా యువరాజు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా తెన్నేటి జగ్జీవన్

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా తాడేపల్లిగూడెంకు చెందిన న్యాయవాది, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు తెన్నేటి జగ్జీవన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో పార్టీ అధికారంలోకి రావడానికి నియోజకవర్గంలో ఎంతో కృషి చేశానని తెలిపారు. పార్టీ తనమీద నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కమిటీ సభ్యులను మమేకం చేసుకుంటూ 2024 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి పూర్తి సహకారం అందించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ, యువ నాయకులు కొట్టు విశాల్, పార్టీ జిల్లా అధ్యక్షులు అచంట శాసనసభ్యులు మాజీ మంత్రి చెఱుకువాడ రంగనాథరాజు, హోం మంత్రి వనిత, నియోజకవర్గ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌ను నియోజకవర్గంలోని పలువురు ఎంపిటిసిలు, ఎంపిపిలు, జెడ్పీటిసి, సర్పంచ్లు, తదితరులు అభినందించారు.

జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం

విశాలాంధ్ర-కాళ్ళ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహ రాజు తెలిపారు. కాళ్ల మండలం పెదఅమీరం గ్రామంలో పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పదిమంది దివ్యాంగులకు రాష్ట్రవిభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంఘం ద్వారా వెహికల్స్ కాళ్ళ మండలానికి రెండు, ఆకివీడు రెండు, ఉండి మూడు, పాలకోడేరు మండలాలకు మూడు చొప్పున మంజూరయ్యాయి. వీటిని నియోజకవర్గస్థాయి నాయకులు కార్యకర్తల సమావేశంలో దివ్యాంగులకు వెహికల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర చైర్ పర్సన్ ముంతాజ్ పటాన్, కాళ్ళ, ఉండి మండలాల జడ్పీటిసిలు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, రణస్థుల కనకదుర్గ మహంకాళి, కాళ్ళ, ఆకివీడు, ఉండి మండలాల ఎంపీపీలు పెనుమత్స విశ్వనాథరాజు, కటారి జయలక్ష్మి, ఇందుకూరి హరిబాబు, గణేశ్న రాంబాబు, పెనుమత్స ఆంజనేయరాజు, పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు,వేగేశ్న జయ రామకృష్ణంరాజు, కాళ్ళ, ఉండి ,పాలకోడేరు,ఆకివీడు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లు అర్జున్‌కు అవార్డు రాకతో మెగా అభిమానుల సంబరాలు

విశాలాంధ్ర - పాలకొల్లు: ప్రముఖ సినీ నటుడు, పాలకొల్లు ముద్దుబిడ్డ అల్లు అర్జున్ కు పుష్ప చిత్రంలో ఉత్తమ నటనకు గాను జాతీయ ఉత్తమ నటుడు అవార్డు వచ్చిన సందర్భంగా పాలకొల్లులో శుక్రవారం మెగా అభిమానులు నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. తొలుత పట్టణంలోని కీ.శే. అల్లు రామలింగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తులా రామలింగేశ్వర రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర, తులా సురేష్, ఆచంట చరణదీప్, ఎం. సాయి, అలుగు సత్తిబాబు, సాంబ, కూర్మా శ్రీను, వలవల ఆనంద్, పడాల గణేష్, మూర్తి, వెంకటేష్, సాయి, కోట్ల నవీన్ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు పరిశీలన

విశాలాంధ్ర-ఏలూరు: మండల ప్రత్యేక అధికారులు వారంలో ప్రతీ శుక్ర, శనివారాలు తమ మండలంలో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా పరిశీలించారు. జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కృపావరం, దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని సచివాలయం-2 పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి, మహిళలకు, పిల్లలకు అందుతున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను పరిశీలించారు. వారి తల్లితండ్రులను కలిసి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉద్యానవనాల శాఖాధి కారి రామమోహన్ రావు నూజివీడు మండలంలోని బొరవంచ గ్రామంలో అంగన్వాడీ, వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం అందిస్తున్నది లేనిదీ అడిగి తెలుసుకున్నారు. పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి. నెహ్రు బాబు అంగ న్వాడీ, వైద్య సిబ్బందితో కలిసి చాట్రాయి మండలంలోని చిన్నంపేట గ్రామంలోని పాఠశాలను సందర్శించి, రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న వైద్యం, పౌష్టికాహారం పై ఆరా తీశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, మహిళలకు అందిస్తున్న పౌష్టికాహార కిట్ల వివరాలను అడిగి తెలుసుకుని, ఆ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అంగన్వాడీ సిబ్బంది ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

విశాలాంధ్ర-ఏలూరు : పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. ఆశ అన్నారు. స్థానిక శనివారపుపేట లో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ' ఫ్రైడే - డ్రై డే ' కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆశ మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంటె దోమలు వ్యాప్తి చెందుతాయని, వీటి కారణంగా వైరల్ జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతాయన్నారు. ప్రతీ ఇంటిలోనూ ప్రతీ శుక్రవారం నీరు నిల్వ ఉంటె ప్రాంతాలను శుభ్రం చేసుకుంటే దోమల వ్యాప్తి అరికట్టవచ్చున్నారు. చెత్తను రోడ్లపై పడివేయకుండా తడి, పొడి చెత్తను వేరుచేసి ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే వారికి అందించాలన్నారు. అనారోగ్య పరిస్థితులు దరిచేరకుండా ఉండాలంటే పారిశుధ్యంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో దోమల నిర్మూలన మందులను చల్లారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాద యాత్రను విజయ వంతం చేయాలని టిడిపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. టి నరసాపురంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ దగాపడ్డ ఆంధ్రుల కోసం జనబలమై యువగళం పాదయాత్రగా వస్తున్న నారా లోకేష్ పాదయాత్ర ఈ నెల 28 వ తేదీన పోలవరం నియోజకవర్గం టి నరసాపురం మండలంలోకి ప్రవేశిస్తుం దని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ముత్తారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జయ్యవరపు శ్రీరామమూర్తి, శీలం వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు, బిసి సెల్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కొండపల్లి,అచంట అనీల్ కుమార్, తోట లక్ష్మీనారాయణ, జోను బోయిన సోంబాబు, కొల్లి రమేష్, అనుమోలు సంధ్యారాణి ,పెద్దిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డులు హర్షణీయం

విశాలాంధ్ర -భీమవరం: 69వ జాతీయ సినిమా అవార్డుల్లో జాతీయ ఉత్తమ నటుడు అవార్డు అల్లు అర్జున్ కు రావడం తెలుగు సినీ పరిశ్రమకు గర్వ కారణమని అఖిల భారత శోభన్ బాబు సేవాసమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, పూడి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు భీమవరంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగు సినిమా ఆర్ ఆర్ ఆర్ కు 6 పురస్కారాలు రావడం, తెలుగు నుండి ఉప్పన సినిమాకు రావడం గొప్ప సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎం.సుధాకర్ బాబు, గోగణ జవహర్ బాబు, బి. బాలసుబ్రమణ్యం, టి.సాయి కామరాజు, టి. వీర ప్రసాద్, కుర్ర రాంబాబు, యు.విజయ్, ఎ. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లలో సరఫరా కాని త్రాగునీరు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు టిడ్కో ఇళ్లలో కనీసంగా టాయిలెట్లకు పోవడానికి కూడా శుక్రవారం నీళ్ళ సరఫరా లేకపోవడంతో ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. పండగ పూట కూడా నీటి కష్టాలు తీరడం లేదంటూ టిడ్కో లబ్ధిదారులు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును ఆశ్రయించారు. శుక్రవారం స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎమ్మెల్యే నిమ్మల అక్కడినుండే మున్సిపల్ కమిషనర్ డీఈ లకు ఫోన్ చేశారు. సాయంత్రం లోపల పరిస్థితి చక్కదిద్దాలని ప్రతి బ్లాక్ కు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెద్ద సంఖ్యలో టిడ్కో ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు టిడిపి ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.



ధనలక్ష్మి అవతారంలో శ్రీశ్రీశ్రీ విజయ దుర్గమ్మ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : పట్టణంలోని పాత ఆంధ్ర బ్యాంకు వీధిలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ విజయ దుర్గమ్మ వారిని ధనలక్ష్మి అవతా రంలో అలం కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం వేణు గోపాల చార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ తెలియచేశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు శ్రీకాకుళపు నాగయ్య గుప్తా దంపతులు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాదా రామ మోహన్ రావు, సహాయ కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గుడిమెట్ల యుగంధర్ ,కర్పూరం ఉమామహేశ్వరరావు, వీరవల్లి శ్రీనివాసరావు, జల్లేపల్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పారదర్శకంగా ఓటరు జాబితా పరిశీలన

జిల్లాలో ఇప్పటి వరకు 99.88 శాతం సర్వే పూర్తి

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి జాబితా పరిశీలన, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలోగుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లాలోని 7 నియోజకవర్గాల ఇఆర్ఓలతో ఓటర్ల జాబితా సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ఇంటింటి ఓటర్ల సర్వే 99.88 శాతం పూర్తయ్యిందన్నారు. అక్టోబరు 17న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేశారని, దానిని రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షుణంగా పరిశీలన చేసి తప్పొప్పులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సరిచేయనున్నట్టు పేర్కొన్నారు. అక్టోబరు 17 నుంచి నవంబరు 30 వరకు ముసాయిదా జాబితాపై క్లెయిమ్‌లు అభ్యంతరాలు స్వీకరించి వాటిని డిశంబరు 26 వరకు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఓటర్ల తుది జాబితాను జనవరి 5న ప్రకటిస్తామన్నారు. బిఎల్ఓ యాప్ సమాచారం మేరకు జిల్లాలో 7 లక్షల 26 వేల 103 ఇళ్లకు గాను ఇంతవరకు 7 లక్షల 25 వేల 262 ఇళ్లకు సంబంధించి ఓటర్ల జాబితా సర్వే పూర్తయ్యిందన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్ఓ ఏ.వి.ఎన్.ఎస్. మూర్తి, నెరుసు నెలరాజు(బిజేపి), పి. కిషోర్(సిపియం), రాజనాల రామ్మోహన్ రావు(ఐఎన్ సి), కలవకొల్లు సాంబ(వైఎస్ఆర్ సిపి), ఎస్. అచ్యుత బాబు(టిడిపి), యం. ధశరధ కుమార్(ఆమ్ ఆద్మీ పార్టీ),ఈఆర్ఓ లైన సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డిఓలు కె. పెంచల కిషోర్, ఝాన్సీరాణి,జెడ్పి సిఇఓ రవికుమార్, స్పెషల్ డిప్యూటీ ఉన్ కలెక్టర్లు సూర్యనారాయణరెడ్డి,. జివివి సత్యనారాయణ, ఎపిఐఐసి జోనల్ మేనేజరు కె. బాబ్జి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర పాల్గొన్నారు

కరెన్సీ అలంకరణలో పాలంగి కనకదుర్గమ్మ

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: శ్రావణమాసం, వరలక్ష్మి వ్రతం ను పురస్కరించుకుని, శుక్రవారం మండలంలోని పాలంగి కనక దుర్గ అమ్మవారిని సుమారు 12లక్షలు రూపాయలు కరెన్సీ తో ధన లక్ష్మి అమ్మవారుగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు సాయి వికాసన, గౌతమ్ చక్రవర్తిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, గ్రామసర్పంచ్ బొక్కా శ్రీనివాస్, ఏ ఎం సి వైస్ చైర్మన్ వెలిచేటి జానకిరామయ్య, దేవస్థానం బోర్డు ఛైర్మన్ దొడ్డా సూర్యనారాయణ, నాయకులు పాలాటి శరత్ బాబు, బొక్కా శివకుమార్, కేతా సత్యనారాయణ, టేకి నాగేశ్వరరావు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రతి ఇంటా వరలక్ష్మి వ్రతాలు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - జగ్గంపేట : వరలక్ష్మీ వ్రతాలను ప్రతి ఇంటా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వరలక్ష్మీ అమ్మవారిని ఇళ్ళ వద్ద ప్రతిష్ఠించి వివిధ రకాల పండ్లు, పిండి వంటలు నైవేద్యంగా పెట్టి పూజించారు. ఇళ్ల వద్ద పూజలు అనంతరం ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. జగ్గంపేట మండలం జె కొత్తూరు దుర్గమ్మతల్లిని అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. వివిధ అమ్మవారి ఆలయాలను అధిక సంఖ్యలో దర్శించుకోవడంతో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు

విశాలాంధ్ర - సీతానగరం: భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రఘుదేవపురం గ్రామంలో అంజనేయ స్వామి వారి గుడి వద్ద గల రామాలయంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని కొత్త నగదు 50, 100, 200 మొదలగు సుమారు రెండు లక్షల రూపాయల కొత్త నోట్లతో అబ్బుర పరిచేలా సుందరంగా అలంకరించారు. అనంతరం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతానగరం, శ్రీరామనగరం, కాటవరం, రాజెంపేట, లంకూరు మొదలగు గ్రామాల్లో గల ప్రసిద్ధి దేవాలయాల్లో ఉదయం నుండి మహిళలు కుంకుమ పూజలు మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వన దుర్గాదేవి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం పూజలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : మండల కేంద్రమైన కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే దారిలో వేంచేసియున్న శ్రీ వనదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత, ఆలయ అభివృద్ధి ప్రధాత సేనాపతి కన్నబాబు, గూనూరి సందీప్, సింగులూరి నాని, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమానికి కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాల నుండే కాక, చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు, బాటసారులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదములు స్వీకరించారు. కరణం రామారావు వారి మనవడు జయంత్ సత్య దేవ్‌లు ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

పౌర సేవల సామర్థ్యం పెంచుకోవాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం : పౌర సేవల సామర్థ్యం పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ అన్నారు. కలెక్టరేట్ నుంచి రెవెన్యూ డివిజన్, మండల స్థాయి అధికారులతో రెవెన్యూ, స్వమిత్వ, ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ, సేవలు - మ్యుటేషన్, ధాన్యం సేకరణ పై డి ఆర్వో తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ భూముల హక్కు గుర్తించే ప్రక్రియ చేపట్టిందన్నారు. స్వమిత్వ కింద 12 గ్రామాలకు చెందిన భూహక్కు దారులకు చెందిన 3,082 పత్రాలు పంపిణీ చెయ్యాల్సి ఉండగా, ఇప్పటి వరకు 2,604 హక్కుదారులకు అందచేశారని తెలిపారు. మిగిలిన వాటిని నెలాఖరు లోగా అంద చెయ్యలన్నారు. జిల్లాలో 1181.835 ఎకరాల 1718 మంది లబ్దిదారులు క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇంకా 175 ధరఖాస్తు లను పరిశీలించాల్సి ఉందని అన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటేషన్ సెంటర్ కోసం 106 స్థలాలు గుర్తించాల్సి ఉండగా 85 చోట్ల గుర్తించినట్టు తెలిపారు. మిగిలిన 21 చోట్ల కూడా అనువైన ప్రాంతం గుర్తించి సేకరణ చేపట్టాలని ఆదేశించారు. నీటి తిరువా వసూళ్లను వేగవంతం చేయాలని కోరారు. జిల్లాలో 4,13,56,000 కు గానూ ఇంకా రూ.3,52,50,321 వసూళ్ల చెయ్యాల్సి ఉందని అన్నారు. మ్యుటేషన్ కు చెంది 3,583 దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి లో పరిశీలన చేసి త్వరితగతన పరిష్కారం చెయ్యాలని పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ సేకరణ కోసం ఖచ్చితమైన ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టవలసి ఉందన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు గోనె సంచులపై దృష్టి సారించండి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ధాన్యం కొనుగోలుకు సంబంధించి తమిళనాడు, కేరళా రాష్ట్రాల మాదిరిగా వన్ టైం యూజ్ గోనెసంచులను కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. శుక్రవారం ఏలూరు జిల్లాస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పిఎసిఎస్‌లకు సుమారు రూ. 30 కోట్ల జమచేయబడిన కమీషన్ మొత్తాన్ని ఉపయోగించి గోనె సంచులు కొనుగోలు చేయాలన్నారు. వచ్చే మంగళవారం 29వ తేదీన జిల్లాలో టాప్ 10 ప్రాధమిక వ్యవసాయ సహకార సొసైటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవిని కలెక్టర్ ఆదేశించారు. గోనెసంచుల కొనుగోలుకు సంబంధించి ఎక్కువ ధాన్యం కొనుగోలు ప్రాంతాలకు చెందిన దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల శాసన సభ్యులతో మాట్లాడాలని జిల్లా రైస్ మిల్లర్ల అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరికి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ వెజ్జు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాన్ ఆక్వా జోన్ లో వ్యవసాయ భూమిని ఆక్వా జోన్ గా మార్చాలని, మిగిలిన ఆక్వా రైతులకు విద్యుత్ పై రాయితీ ఇవ్వాలని కోరగా ఏప్రిల్ నుంచి మత్స్యశాఖ ద్వారా రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరించడం లేదని సంబంధిత అధికారులు తెలియజేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి జివివి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ కమిషనరు సూచనలు మేరకు రాష్ట్రంలో విద్యుత్ సబ్సిడీల సమస్యల పరిష్కారం కోసం పోర్టల్‌లో సర్వే దిద్దుబాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు వై.ఆర్.కె.పిఆర్ బాబ్జి, యలమర్తి నాగవెంకట సత్యనారాయణ,పల్లె రవీంధ్రరెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, ఉద్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

'జాతీయ దళిత ఎజెండా'కు రాంబాబు

విశాలాంధ్ర- నిడదవోలు : ఈనెల 26.27తేదీల్లో "జాతీయ దళిత ఎజెండా"పై హైదరాబాద్ లో జరుగుతున్న జాతీయ కన్వెన్షన్ కు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు హాజరవుతున్నట్లు కెవిపిఎస్ నిడదవోలు పట్టణ కార్యదర్శి డొంకా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దళిత సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ జాతీయ కన్వెన్షన్ కు దేశ వ్యాప్తంగా 110సంఘాల నుండి ప్రతినిధులు పాల్గొని దళితుల సమస్యలపై "దళిత డిక్లరేషన్"కు ఆమోదం తెలిపి దేశ వ్యాప్తంగా కార్యచరణకు దిగుతారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర-భీమడోలు: గుండుగోలను గ్రామంలో రూ.3కోట్ల 50లక్షల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ నూతన సబ్ స్టేషన్ ద్వారా గుండుగోలను, భోగాపురం, రత్నాపురం, కొరుకొల్లు, లింగంపాడు, వడ్డిగూడెం, సింగవరం గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ట్రాన్స్ కో ఎస్సీ సాల్మన్ రాజు, ఈఈ శశిధర్, డిఈ వెంకటేశ్వరరావు , భీమడోలు ఏడీ గోపాలకృష్ణ, ఏఈ రామస్వామి ఎంపీపీ కనుమాల రామయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు ముదుండి సూర్యనారాయణరాజు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: మండలంలోని సూర్యారావుపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బత్తుల పల్లయ్య భార్య వెంకటలక్ష్మికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మెండే లలిత కుమారి వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా ద్వారా నగదు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా మృతుని అంత్యక్రియలకు సంబంధించి, తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నందిన శ్రీనివాసరావు పెదపోలు వెంకటేశ్వరరావు దుద్దుపూడి కాశీ విశ్వనాథం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్. రఘురాం తదితరులు పాల్గొన్నారు.